ఉత్సవ మూర్తులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కల్వకుర్తి : పంజుగులలో పూజలు చేస్తున్న భక్తులు

వెల్దండలో హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వంగూరు : పొల్కంపల్లిలో భజన చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

ఊరూ వాడా రామనామమే

అచ్చంపేట టౌన్, జనవరి 22 : పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. ఆలయ అధ్యక్షుడు కొరివి చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలరాముని ప్రాణప్రతిష్ఠతో అయోధ్య పట్టణంలో 500 ఏండ్ల కల నెలవేరిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలరాజు,శ్రీని వాసులుపాల్గొన్నారు.

అలరించిన వేషధారణ

పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ చిన్నారులు బాలరాముడి వేషధారణలో అలరించారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పోల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మన దేశం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతికుమార్, మాధవి, సుధాకరయ్య, పాండురంగం, భాస్కర్, శంకర్, ఇందిరమ్మ,భా గ్యలక్ష్మి,కృష్ణవేణి,పాల్గొన్నారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, జనవరి 22 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. జై శ్రీరాం అంటూ యువకులు బైక్ ర్యాలీలు చేపట్టారు. అనంతరం అమ్రాబాద్‌లో సీతారామ స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకిసేవ నిర్వహించారు. సాయంత్రం ఇళ్లల్లో మహిళలు దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, జనవరి 22: మండల కేంద్రంలోని శివాలయంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యిమంది భక్తులు అయోధ్యలోని బాలరాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షించారు. అంతకుముందు రాముడి ఉత్సవ మూర్తికి శోభాయాత్ర, చిన్నజంగిరెడ్డి ఆధ్వర్యంలోఅ న్నదానం ఏర్పాటు చేశారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, జనవరి 22: మండల వ్యాప్తంగా సోమవారం గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. గ్రామాల్లోని స్థానిక హనుమాన్ ఆలయం, శివాలయం, వివిధ ఆలయాల్లో విగ్రహాలకు, అభిషేకాలు, పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఊరూవాడా కాషాయమయం

కల్వకుర్తి, జనవరి 22 : అయోధ్యలో బాలరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామ భక్తులు సంబురాలు జరుపుకొన్నారు. ఆలయాల్లో పెద్దఎత్తున పూజలు, భజనలు నిర్వహించారు. కూడళ్లలో, కాలనీల్లో కాషాయ జెండాలను ఎగురవేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని సీతారామాంజనేయస్వామి, కైలాసంగుట్ట వద్ద హనుమాన్ దేవాలయాల వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముని విరాట్‌తో శోభాయాత్ర చేపట్టారు. కల్వకుర్తి బస్టాండ్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు.

ఆలయాల్లో పూజలు

కల్వకుర్తి రూరల్, జనవరి 22 : మండలంలోని మార్చాల, తర్నికల్, గుండూరు, తోటపల్లి, రఘుపతిపేట తదితర గ్రామాల్లో రాములోరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ప్రత్యేకంగా స్టేజీని వేసి బాలరాముడి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

ఊరురా శ్రీరామనామం

వెల్దండ, జనవరి 22 : మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. గుండాల రామలింగేశ్వర స్వామి, బూదార్‌పేట్ హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. పెద్దాపూర్ హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠ చేసి హోమాలు నిర్వహించారు. గ్రామాల్లో ఇండ్లపై కాషాయజెండాలు ఎగిరాయి. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, విండో డైరెక్టర్ వెంకటయ్య, కృష్ణయ్య, వైఎస్‌రెడ్డి, రామకృష్ణ, మదన్‌గౌడ్, విజేందర్‌రెడ్డి, ఆంజనేయులు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన రామనామం

వంగూరు, జనవరి 22 : మండలంలోని ప్రతి గ్రామం సోమవారం రామజపంతో హోరెత్తింది. ప్రతి ఇంట్లో పూజలు చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పొల్కంపల్లిలో శ్రీరాముడి విగ్రహంతో భక్తులు భజనల మధ్య ఊరేగింపు నిర్వహించారు. వంగూరులోని హనుమాన్ ఆలయ ఆవరణలో భజన మండలి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

మార్మోగిన జై శ్రీరాం నినాదాలు

కొల్లాపూర్, జనవరి 22: పట్టణంతోపాటు పల్లెల్లో సోమవారం జైశ్రీరాం నినాదాలు హోరెత్తాయి. కొల్లాపూర్‌లో యువకులు కాషాయ జెండాలతో బైక్ నిర్వహిస్తూ జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పట్టణంలోని రామ మందిరంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌లో భక్తులు వీక్షించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని బస్సు డిపో పక్కనున్న అయ్యప్ప ఆలయం ఆవరణలో నిలువెత్తు ఆంజనేయ విగ్రహానికి, వరిదేలలోని ఆంజనేయ ఆలయంలో, రామమందిరం, మాధవస్వామి ఆలయంలో, కుడికిళ్ల, చౌటబట్ల, సోమశిల, ఎల్లూరు, చింతలపల్లి, సింగవట్నం ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ అధ్యక్షుడు పురేందర్ పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

అచ్చంపేటరూరల్, జనవరి 22: మండలంలోని సింగారంలో సోమవారం పెద్దతండా భక్తులు, సర్పంచ్ మూడవత్ కేళిచంద్ర ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. కార్యక్రమంలో గిరిజన మహిళలు, యువకులు, పూజారి చింతోజు విజయకుమారాచారి, తండావాసులు పలువురు పాల్గొన్నారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జనవరి 22: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం సోమవారం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. అర్చకులు నాగరాజు, రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి, భజనలను చేశారు.

బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు

కొల్లాపూర్‌లో ఆంజనేయుని భారీ విగ్రహం వద్ద భక్తుల ప్రత్యేక పూజలు

కొల్లాపూర్‌లో యువకుల బైక్ ర్యాలీ

కోడేరు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పెంట్లవెల్లిలో కాషాయ జెండాలతో యువకుల బైక్ ర్యాలీ

సింగారం ఆంజనేయస్వామి ఆలయంలో భజన చేస్తున్న భక్తులు

పెంట్లవెల్లి, గోప్లాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లైయింటు శ్రీ అల్లం రాముడు తండ్రి అల్లం కిష్టన్న, వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, నివాసం 17-208/B, నాగర్‌కర్నూలు పట్టణం, నాగర్‌కర్నూలు జిల్లా, తేది 29-12-2023 రోజున నా క్లైయింటు నాగర్‌కర్నూలు టౌన్ లోని జిరాక్స్ సెంటర్ కు వెళ్లుచుండగా అతడు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 7447/2019, dt.28-08-2019 ద్వారా కొనుగోలు చేసిన ప్లాటు నెం.80 వైశాల్యం 200 చ॥గ॥లు ఇందుకు సమానమగు 167.22 చ॥మీ॥లు నాగర్‌కర్నూలు టౌన్ లో సర్వే నం.324/ఇ లో గల దాని యొక్క లింకు డాక్యుమెంట్ ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 862/2001, తేది 31-03-2001, నాగర్‌కర్నూలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ అయినటువంటిది పోయినది. కావున పై డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో నా క్లైయింటుకు గాని, ఈ క్రింద కనబర్చిన నా ఆఫీసు అడ్రస్‌కు గాని (7) రోజులలో అందజేయగలరు.

జి. రాజేందర్, అడ్వకేటు
రంగారెడ్డి కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, అచ్చంపేట,
సెల్: 9440231223.8555060560

నేడు జంతు సంక్షేమ పక్షోత్సవాల ర్యాలీ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 22: ఈనెల 13నుంచి 31వరకు నిర్వహించనున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా విద్యార్థులు, ప్రజలు, జంతుప్రేమికులతో మంగళవారం ఉదయం(నేడు) ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభిస్తారని, పిల్లలకు చిన్నతనం నుండే జంతువులు, పక్షులపై ప్రేమ, కరుణ చూపేలా అవగాహన కల్పించాలని, జంతు సంక్షేమ చట్టాలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీ జెడ్పీ హై స్కూల్ నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు సాగుతుందని తెలిపారు.

డబుల్ ఓటర్లను తొలగించాలి

- నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్
- తాసీల్దార్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్

వీసీలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 22: జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితాలో ఉన్న డబుల్ ఓట్లను తొలగించి తప్పులు లేకుండా జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ధరణి, ఓటర్ల జాబితా, మీసేవ దరఖాస్తులపై తాసీల్దార్లు, ఆర్డీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎల్‌వోల వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించి ఫొటో, డబుల్ ఎంట్రీ, ఇతర పొరపాట్లు కాకుండా ఓటరు జాబితాను సరిచేయాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా పెండింగ్ దరఖాస్తులు 9 వేలకుపైగా ఉన్నాయన్నారు. వాటని ఒక్కరోజులోనే (సాయంత్రంలోగా) పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నమోదు, డిలీషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. చనిపోయిన వారి, ఇతర ప్రాంతాలకు మార్చుకున్న వారి ఓట్లను ఫామ్-7 ద్వారా తొలగించాలన్నారు. ధరణిపై వచ్చిన దరఖాస్తులను, మీ సేవ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారికి కావాల్సిన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణి సమస్యలపై 9 దరఖాస్తులు వచ్చాయని, మత్స్యశాఖకు ఒకటి, ఎస్సీ కార్పొరేషన్, ఎక్సైజ్, సర్వేశాఖ, వ్యవసాయశాఖకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు అందాయని తెలిపారు. శాఖాధికారులు వెంటనే చొరవ తీసుకొని పరిష్కారం చూపాలన్నారు.

శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ ఆనందమే

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

మాట్లాడుతున్నజి ల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 22 : శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ అందరికీ ఆనందమేనని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ నుంచి సీనియర్ న్యాయవాదులు పలువురు హాజరయ్యారని తెలిపారు. సమావేశంలో బార్‌కౌన్సిల్ మెంబర్ హన్మంతరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రీరాముడు.. ఆదర్శప్రాయుడు

- మధుసూదనశర్మ

కొల్లాపూర్‌లో గ్రంథాన్నిఆ విష్కరిస్తున్నమ ధుసూదనశర్మ

కొల్లాపూర్, జనవరి 22: శ్రీరాముని జీవితం, వారు అనుసరించిన ధర్మమార్గం సకల జనులకు ఆదర్శప్రాయమని ప్రముఖ సాహితీ వేత్త, స్థానిక తెలుగుభారతి సంస్థ ప్రధాన కార్యదర్శి వేదార్థం మధుసూదన శర్మ అన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అర్థశాస్త్ర వేత్త, కవి, రచయిత కర్నాటి లింగయ్య రచించిన ఆధ్యాత్మ రామాయణం గ్రంథాన్ని కొల్లాపూర్‌లోని కోదండరామస్వామి ఆలయంలో సోమవారం అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితాన్ని సంస్కరించే కావ్యం రామాయణం అన్నారు. శ్రీరాముడి జీవితానికి సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను పుస్తక రూపంలో పాఠకులకు అందించిన డాక్టర్ కర్నాటి లింగయ్య అభినందనీయులని అన్నారు. కార్యక్రమంలో అర్చకులు టీజీ, రాఘవాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన

అచ్చంపేట టౌన్, జనవరి 22: పట్టణంలోని భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద సోమవారం వినియోగదారులకు గ్యాస్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ సిలిండర్ వాడకంపై సలహాలు, సూచనలు అందించారు. సిబ్బంది రమేశ్, మోతీలాల్, వినియోగదారులు పాల్గొన్నారు.

కూరగాయలు, పండ్ల తోటల పరిశీలన

కొల్లాపూర్, జనవరి 22: మండలంలో అంకిరావుపల్లి, మాచినేనిపల్లి, పెద్దకొత్తపల్లి మండలంలో కొత్తపేట, కల్వకోల్‌లో రైతులు సాగు చేసిన కూరగాయలు, పండ్ల తోటలను స్థానిక ఉద్యానశాఖ డివిజన్ అధికారి లక్ష్మణ్ సోమవారం సందర్శించారు. మామిడిలో పూత, పిందె రాలడం, పూతలో తామర పురుగులను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు సూచించారు. జామలో పండుగ ప్రభావం, కాయ తొలుచు పురుగులను గమనించి తగిన యాజమాన్య చర్యలను వివరించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
కొండనాగుల బ్రాంచ్, నాగర్‌కర్నూల్ రీజియన్ ఆఫీస్
కారు బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలిపిన బాకీదారులు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పర్చుకున్న కారును, ఉన్నది ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది. వేలం **తేది: 23-02-2024, ఉ॥ 11:30 ని॥లకు, శ్రీ బాలాజీ స్టాక్ యార్డ్,** జన్న సురేందర్ కాలనీ, శ్రీరామ రైస్‌మిల్ దగ్గర, కొత్త చెరువు రోడ్, న్యూగంజ్, మహబూబ్‌నగర్-509001 నందు జరుగును. సెల్: **9396320901, 8801378462.**

క్రమ.	రుణగ్రస్తుడి పేరు, చిరునామా	వాహనాల యొక్క మోడల్ & మేకర్	వాహన తయారి సంవత్సరం	రిజిస్ట్రేషన్ నంబర్
1	శ్రీ రమేష్ రాత్లావత్ తండ్రి గూన్యా నివాసం: బానాల, బల్మూర్ మండలం నాగర్‌కర్నూల్ జిల్లా.	MARUTI - SWIFT DEZIRE VDI-0-BS-IV	2017	TS 13 EH 7021

షరతులు: ఆసక్తి గల వారు **శ్రీ బాలాజీ స్టాక్ యార్డ్** నందు కారును పరిశీలించుకోవచ్చు, వేలంలో పాల్గొనదలచినవారు **రూ.25,000/-** డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలెను. కారును పొందిన వారు మిగతా మొత్తాన్ని వేలం తేది నుంచి 3 రోజుల్లో ఆయా శాఖలో చెల్లించవలెను. ఏ కారణం లేకుండా వేలం నిలిపివేయుటకు, రద్దు చేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలవు. సఫలీకృత బిడ్డర్ అతని పేరున రిజిస్ట్రేషన్ ఫీ-ఇతర ఖర్చులను భరించవలెను.

సం/- **బ్రాంచ్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కొండనాగుల శాఖ, నాగర్‌కర్నూల్ రీజియన్**

క్రీడలతో శారీరక దృఢత్వం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్నఎమ్మెల్యేవం శీకృష్ణ

లింగాల, జనవరి 22: క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా తీసుకుంటే స్నేహభావాలు పెరుగుతాయని సూచించారు. లింగాల, బల్మూర్, ఉప్పునుంతల, పదర, అమ్రాబాద్, అచ్చంపేట మండలాల కస్తుర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు, ఎంపీపీ లింగమ్మ, వైస్ ఎంపీపీ నారాయణగౌడ్, తాసీల్దార్ ఉమ, ఎంపీడీవో గీతాంజలి, ఎంఈవో చంద్రుడు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా ఫుట్‌బాల్ టోర్నీకి ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 22: రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఫుట్‌బాల్ టోర్నీకి జిల్లా క్రీడాకారులు పి.అక్షర, పి.ఆనంద వర్షిణి, రుత్విక ఎంపికైనట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం తెలిపారు. నిజామాబాద్‌లో ఈనెల 24నుంచి 28వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఆడపిల్ల చదువుతోనే దేశం పురోగతి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం
- డివిజనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎడ్మసత్యం

కల్వకుర్తి రూరల్, జనవరి 22 : ఆడపిల్లలు చదువుకుంటేనే దేశం పురోగతి సాధిస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఐసీడీఎస్ సీడీపీవో వెంకటమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని కేజీబీవీలో జాతీయ ఆడపిల్లల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన డివిజనల్ స్థాయి క్రీడలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. డివిజన్ పరిధిలోని విద్యార్థినులు ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్‌లో ప్రతిభ చాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఇబ్రహీం, ఎంఈవో బాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

వంగూరు, జనవరి 22 : ఈనెల 24న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ రాములు హాజరవుతున్నారని, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

అనారోగ్యంతో యువకుడి మృతి

ఉప్పునుంతల, జనవరి 22: మండలంలోని ఉప్పరిపల్లికి చెందిన యువకుడు శ్రీను(20) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను, చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794